


# ది మాస్క్ మాన్

## గొల్లపూడి మారుతీరావు

డాక్టర్ శామ్యూల్ ముఖానికి మాస్క్, చేతులకి గ్లౌజు తొడుక్కున్నాడు. తెల్లటి ఏప్రాన్ వేసుకొని గదిలోకి వచ్చాడు. ఓ పక్క వెంకటలక్ష్మి నిలబడివుంది. కళ్ళలో నీళ్ళతెరలు అస్పష్టంగా వెలిశాయి. ఒక్కక్షణం ఆమెను వెళ్ళమనాలా ఉండనివ్వాలా అన్న మీమాంసలో పడ్డాడు. ఆమె డాక్టరు. జరగబోయేదేమిటో ఆమెకు తెలుసు. ఉండాలనే ఏప్రాన్ వేసుకొని లోపలికి వచ్చింది. తనెందుకు కాదనాలి?

బల్లమీద అందమయిన శవం. ఒకనాడు తను ఈర్ష్య పడే అందమయిన శరీరం. శవం తలకి ఫ్రేమ్ బిగించి రంపంతో స్కల్ కోశాడు. మెదడును వేళ్ళతో బయటికి తీశాడు. వెంకటలక్ష్మి దూరంగా గోడకు ఆనుకునిలబడింది. ట్రేలో వేస్తున్న ఆ చిక్కటి తెల్లటి పదార్థాన్ని చూస్తూ దాంట్లో ఏమూల తన మనస్సుని నాశనంచేసిన ఆలోచనలు రూపెద్దుకున్నాయా అనుకొంది.... కత్తి మెడనుంచి నాభి వరకు సాగింది. పన్నెండు గంటల క్రితం ఆగిపోయిన గుండెని తెలుస్తోంది. ఆ శరీర భాగంలో తనకు దక్కవలసిన స్థానం దక్కవులే!

ఆమెకు ఊపిరి తిరగడంలేదు. శామ్యూల్ కి మొదటి సారిగా ఎందుకనో ఈ పని చాలా క్రూరంగావుంది. వెంకటలక్ష్మి కన్నీరు యిప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. ఊపిరితిత్తులు తీశాడు, తనచుట్టూ పెనవేసుకున్న చేతుల మధ్య ఎన్నిసార్లు ఆ ఊపిరితిత్తుల్లో గాలి స్తంభించి పోయింది. కాలేయం తీశాడు, దాన్ని చూస్తూ శామ్యుల్ కి నవ్వొచ్చింది. లారీ చక్రాలు ఈ జీవితానికి ముగింపు రాస్తాయని అప్పుడను కన్నాడు, ఎన్నిగాలన్ల బ్రాందీని తట్టుకొని ఈ 'కాలేయం' నిలదొక్కుకుని వుంది!

"యూ డైవిత్ సిరోసిస్-యూ బ్లడీ ఫూల్"

"ఐ డై విత్ లాక్ ఆఫ్ లవ్ వెంకీ" తాగొద్దని ఎన్ని వందల సార్లు ఏడ్చిందో నాలుగేళ్ళ కిందట, తాగమని ఎన్నిలక్షల సార్లు మొత్తుకుందో.

"నాకోసం మరో నాలుగేళ్ళు బతకవా రాజా"

"ఎందుకూ -విసుగేస్తోంది."

"మరి నీరుణం ఎలా తీర్చుకోను?"

"కప్పటికయినా నీ చేతుల్లోనే చచ్చిపోతాను. నువ్వు నా ప్రతీపార్టునూ తెరుస్తూ-నా జీవితంలో అమూల్యమయిన ఆ మధురక్షణాల్ని ఏరుగుగా పోస్తావు"

వేదాంతిలాగ ఆ మాట అంటున్నప్పుడు అతను మాట్లాడకుండా ఉండడానికి ఆరోజు డ్రింకు పోసింది. బట్ హౌ రైట్ హి యీజ్!

"నాకోమాట యిసావా?"

"యివ్వను. ఎందుకో తెలుసా? నువ్వేమడుగుతావో నాకుతెలుసు."

ఏడ పొచ్చింది. "యూఆర్ ఎ కవర్డ్. నువ్వు పిరికి వాడివి."

"కృతజ్ఞతలు మనిషికి పిరికిని ఇస్తాయి వెంకి. నువ్వు ఒతుకంతా నాకు రుణపడి వుండాలి. నీరుణం తీరపోతే-నేనేమయిపోతానో."

"నేనడిగేదీ, నువ్వను కొనేదీ ఒకటి కాదు."

"ఏమిటి?" మొదటిసారి కంగారుపడ్డాడు.

"ప్రతీ నెలా కారు మార్చగలిగే స్తోమతు వుంది. దయచెసి మోటార్ సైకిలు వద్దు."

"వెంకీ'—నువ్వు త్వరలోనే డాక్టరివి అవుతావు. కోసి తీశాక ప్రతీ అవయవం చాలా డల్ గా, బోరింగ్ గా కనిపిస్తుంది. కాని మృత్యువుకి ప్రతీ క్షణం దగ్గరగా వుంటూ దాన్ని మోసం చేస్తూ బతుకుతున్నాననుకోవడంలో, చివరగా మృత్యువు చేతుల్లో ఓడిపోయి

నప్పుడు వచ్చే షాక్‌ని ఆ శరీరంలో కనిపెట్టగలవేమో-పోస్ట్‌మార్టమ్ చేసేటప్పుడు గుర్తు చేసుకో"

గొప్ప ృతిష్కుడు రాజా. జరిగే ప్రతి క్షణాన్నీ యిలాగే జరగాలని నిర్దేశించినట్టు-మైగాడ్!

"హీ యీజ్ సైకిక్" పక్కకి వచ్చి అన్నాడు శామ్యూల్.

గతంలో అతని మాటలు గుర్తుకొచ్చాయి.

"అతను నిన్ను నలిపి మసి చేసేస్తాడు. పువ్వుని నలిపినట్టు నలిపేస్తాడు". శామ్యూల్ ఎన్నిసార్లు బెదిరించాడో! ఆ మాటలు విన్నప్పుడల్లా నవ్వుకొనేది. ఎన్నిరాత్రులు ఆమాటలు గుర్తు చేసుకొని ఆశగా అనుకొనేదో! నన్ను నలిపి మసి చెసెయ్యడేం! పువ్వుని నలిపినట్లు నలిపెయ్యడేం?"

తాగినకొద్దీ అతనిలో మార్దవం పెరిగేది. వాడిపోతున్నకొద్దీ మల్లెపువ్వు-తెగిపోతున్న జ్ఞాపకంలాగ. జారిపోతున్న అనుభవంలాగా-సువాసనని పెంచుకున్నట్లు. అతన్ని తాగనివ్వక ఒక్కసారి అతన్ని మోనం చెయ్యగలిగితే!

"వెంకీ! ప్లీజ్! అందరూ కష్టాల్ని మరిచిపోవడానికి తాగుతారు. నేను సుఖాల్ని నెమరువేసుకోవడానికి-నన్నిలా వదిలెయ్"

ఎన్నిసార్లు స్పృహ తప్పిపోయి వాలిపోయిన అతని కాళ్ళమీద-తన కన్నీళ్ళు వరదలు కట్టాయో-ఎన్ని పగళ్లు....అతను హఠాత్తుగా ఉదయమే మాయమయి-అర్థంలేకుండా తెల్లవారాయో!

తను డాకరు కాకుండా వుంటే ఖుహాళ యిక్కడ నిలబడేదికాదు. ఈ చిత్రహింస వుండేది కాదు. శామ్యూల్‌ని బ్రతిమాలి ఈ గుండెనీ అడ్డంగా కొయ్యనిస్తే యిందులోనూ ఒక భాగం చచ్చిపోయి వుంటుంది. ఎందుకు? అర్థంలేని ఆ వింత మానసి చావుకోసం-ఎంధుకు?

ం ం ం

ఆగస్టు 16, '961

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చూసి సాయంకాలం హైదరాబాదుకి ప్లేన్ టికెట్టు 'ఒకే' కాక, యిరవై రూపాయిలు లంచం యిచ్చి, మరునాడు జి. టీలో టికెట్టు సంపాదించి, కరెక్టుగా 14 గంటల్లో చావుకి అతి దగ్గరగా వచ్చాడు రాజా. ఆ తర్వాత యివ్వాళ్టికి మరో ఏడేళ్ళు మాత్రం బతికాడు. ఇప్పుడతనికి 8-. చావు తన బాధ్యతని మరో పదేళ్ళు బదిలీ చేసింది. ఈ పదేళ్ళు అతను బతకడంవల్ల ఏం జరిగింది? ఓ అమ్మాయి హృదయం విచ్ఛిన్నమయింది. ఓ లక్ష రూపాయల స్కాచ్ విస్కీ ఖర్చయింది రెండు జీవితకాలాలపాటు మనిషిని కాన్సర్‌తో బాధపెట్టగల కొన్ని ఖవన్లు సిగరెట్లు ఖర్చయ్యాయి.

పెద్ద రైలు ఆక్సిడెంటు. నుగ్గునగ్గు అయిన ఫస్టు క్లాసు కంపార్టుమెంటుమీద తలపడి పాలిన ఓ అమ్మాయి కాళ్ళకి చుట్టుకున్న కారణంగా కంపార్టుమెంటుకింద అంతం కావలసిన ఆ జీవితం నిలవొక్కుకుంది. వెంకటలక్ష్మి ఆరు వారాల తర్వాత కళ్ళిప్పింది. అతని అందమైన ముఖానికి ఎడంవేపు కణతమీద చిన్న ప్లాస్టరు. అదే మొదటిసారి రాజాని చూడడం.

చచ్చిపోదామని తొందరపడ్డ నన్ను కాళ్ళకు చుట్టుకుని ఆపావు, అందుకనే నీ రుణ తీర్చుకోడానికి నేను బతికి ఉన్నాను." ఎప్పుడూ రాజా నవ్వుతూ అనేజోక్. "ఇలా రోజు గడవాల్సి వస్తుందని తెలిస్తే, సాధ్యమైతే ఆరోజు కాళ్ళు వదిలేసేదాన్ని." అని ఎన్నిసార్లు అనుకుందో!

మిగిలున్న ఒక్క మేనమామా ఆ కంపార్టుమెంటులో ఎక్కడో కనిపించనిచోట చచ్చిపోయాడు. శవం కూడా దొరకలేదు. ఆ రైలు ఏక్సిడెంటు జరగకపోతే తను ఫుడ్ కార్పొరేషన్ గుమస్తా అయేది. తర్వాత ఎందుకు కాలేదు? రాజా కానివ్వలేదు. "నువ్వు నన్ను చచ్చిపోకుండా ఆపావువెంకీ, నేనుచచ్చి పోయేలోపల నీవల్ల సాధించే గొప్పప్రయోజనం వుంది అదేమిటో యిప్పుడు అడక్కు. నేననుకున్న కల నిజమయినప్పుడు చెప్తాను. నిన్నేం చేయడంలో నామనస్సులో ఓ పథకం వుంది. ఆరేళ్ళ తర్వాత—కాదు—పదేళ్ళ తర్వాత నువ్వేంగా వుంటావో నాకళ్ళలో బొమ్మ కనిపిస్తోంది. చెప్పు నేను చెప్పినట్టు చేస్తావా వెంకీ!

చివరి ప్రశ్న దయనీయంగా అడిగినప్పుడు ఏడుపొచ్చేది! "నన్ను గొప్పదాన్ని చెయ్యడాని బతిమాలుతావేం! శాసించవేం! నీకోసం బతికినదాన్ని నీవల్ల పెరిగినదాన్ని నువ్వేం చెయ్యమంటే అదే చేస్తాను."

నల్లటి అడవి—తన జుత్తులో—చేతులు పోనిచ్చి చెయ్యి చుట్టూ తిప్పుకొని—"ఆక్సిడెంటుకి యిందు ఎందుకు కనిపించలేదు వెంకీ" అనేవాడు.

"ఫూల్! ఆక్సిడెంటు వల్ల కాకపోతే మనం కలిసే వాళ్ళం కాదు."

పడిపడి నవ్వేశాడు. అందులో పెద్దనవ్వుకోవలసిన విషయం ఏముందని!

ం ం ం ం

"ఇప్పుడేం చేస్తావు?" సిగరెట్లు కాలుస్తూ ఆసుపత్రి నుంచి విడుదలయి వెళ్ళేటప్పుడు కారులో కూర్చుని అడిగాడు.

"ఈ క్షణం నుంచి నీ ఒతుకు నీది. చెప్పు, ఎక్కడ వదిలిపెట్ట మంటావు?" అని అడగుతున్నాడా అని ఒక్క క్షణం గుండె జల్లుమంది.

"ఇప్పండి నా కోసం ఎందుకింత డబ్బు ఖర్చు చేశారు?" నవ్వాడు. కారణం తెలిశాక సమాధానం చెప్తాను. చెట్టున వున్న పువ్వులన్నీ కోస్తాం. ఓ పువ్వు ఎందుకో వదలేస్తే అందంగా, హాయిగా వున్నట్టనిపిస్తుంది. నువ్వు బతకడం వల్ల ఈ ప్రపంచానికీ ఓ చక్కటి అందం దక్కుతుందనిపించింది. ఇది ఒక కారణం కావచ్చు.

"ఇప్పుడేం చేసావు?"

చేతనయితే, సాధ్యమయితే చచ్చిపోవాలని వుంది, తన కెవ్వరూ లేరు. మేనమామ బతికి వుంటే అతని క్షయ వ్యాధిని నయం చెయ్యడానికి, ఇద్దరూ కలిసి బతకడానికి ఉద్యోగం చేసేది. కాని యిప్పుడు—?

"నాకు ఫుడ్ కార్పోరేషన్‌లో ఉద్యోగం వస్తుంది విజయవాడ వెళ్ళి అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తాను"

"ఉద్యోగం చేసి?"

"ఏం ప్రశ్న? గవర్నమెంటుని ఉద్ధరిస్తాను."

నవ్వలేదు రాజా. చాలాసేపు రోడ్డుని చూస్తూ కారు నడిపాడు. నువ్వు డాక్టరువు కావాలి వెంకీ. హైదరాబాదులో నువ్వు చదువుతావు. తర్వాత జిప్‌మర్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్. స్పెషల్ కోర్సు ఏమిటో అప్పుడు చెప్తాను; మరో సంవత్సరం ఎడింబరో—ఎలా వుంది నా ఆలోచన?"

నవ్వొచ్చింది. "మరి ఇప్పుడేం చేస్తావు అని ఎందుకడిగారు?"

"నిన్ను వదలించు కొందామనికాదు. నీ ద్వారా నేను సాధించాలను కొన్న లక్ష్యాన్ని సాధించగలవో లేదో తెలుసుకొందామని"

"గుమస్తా కావాలనే ఆలోచన ఉన్న అమ్మాయి -"

"షట్‌ప్. నిన్ను నేను బతికించాను. నీ మీద సర్వాధికారాలూ నాకున్నాయి"

ఆ క్షణం ఎంత గర్వపడిపోయిందో! ఆ సర్వాధికారాలూ ఒక్కనాడయినా చూపించలేదేం - ప్రాధేయపడినా, ఆవేశపడినా.

ఓ రోజు కోపంవచ్చి "ఆరోజు నీ మాట కాదంటే ఏం చేసేవాడివి?"

ఆమె కళ్ళల్లో కళ్ళుపెట్టి "ఇలా ముఖాన్ని ఆనించి వెళ్తున్న కారుయాక్సిలరేటర్ పూర్తిగా తొక్కేవాడిని. మన చావు మరో ఇరవై రోజుల తర్వాత తన ప్రయత్నాన్ని ముగించుకొనేది!"

ఆ క్షణాన్ని ఆమె ఎంత ప్రేమించేదో!

ం ం ం


హైదరాబాదులో మెడిసిన్ సీటు సంపాదించాడు. హాస్టల్లో చేరుస్తాడనుకొంది. ఒక యిల్లు వేరేగా అద్దెకి తీసుకొన్నాడు. ఓ పని మనిషినీ, కుక్కునీ ఏర్పాటు చేశాడు. పదిరోజుల్లో ఫోను, తన గదిలో డబుల్ స్ప్రింగ్ కాట్, చిన్న సోఫా సెట్, నాలుగు కప్పులు పట్టే పెద్దఫ్లాస్కు, చదువుకొనే బల్ల, కుర్చీ అన్నీ కొత్తవి ఎర్రటి కెంపులాంటి సాయంసంధ్యలో రంగు కలిసిపోయిన ఓ గుండెకాయ బొమ్మ — ఆ గోడని చూస్తే భయమేసేది.

"ఏమిటిది!"

"మృత్యువు. ఎవరో అందంగా వేశారు. అటు వేపు చూడకు."

"మరెందుకు కొన్నావు?"

"నీకు అక్కరలేని, లేదా ఉపయోగంలేని వస్తువు ఈ సృష్టిలో ఒకటుందని గుర్తుచెయ్య



ానికి"

"యూ ఆర్ స్ట్రేంజ్!"

నవ్వాడు.

"నీకు చాలా డబ్బుందా?"

దివాలాలరిపోయాయి. "వెంకీ" అని చీకట్లో తులలో తడవాడు. ఆమె పెదవులు అంచాయి క... గుండె జలుమంద. ఆ వళ్తో ఆమె వులు తడివి, వాట దగ్గర తన పెదవులు ంచాడు. "ఈ క్షణం నుంచి దివం వలగదనుకో వ్వు ఆ రెళ్ళుమంట వెసుకొని పనిచెసుకోడానికి యెశరస్ని వుంద."

పగలబడ ఎంత సెపు నవ్వాడో! ఆమె భయ ంది. కాస్సేపటకి హఠాత్తుగాల్లట్టువచ్చాయి. తను తుళ్ళిపడ్డాడు. అతని కళ్ళల్లో నీళ్ళు ాసిందా తను?!

○ ○ ○

మళ్ళీ ఆరునెలలకి కనిపించాడు. అతను క్కడుంటాడో తెలీదు. ఎప్పుడువస్తాడో తెలీదు. క్కడికి వెళ్తాడో తెలీదు. తన అవసరాలు తీర తున్నాయి, చదువు గడిచిపోతోంది. అతను ఉన్నాడా? లేదా, తన పట్ల బాధ్యత లించుకున్నాడా? అతను వెళ్ళాక తన చం తలగడకింద •వందరూపాయిలనోట్లు- - చూసింద. డబ్బు యింకో వారానికి ుపోతుందనగా రిజిస్టర్డుపోస్టులో చెక్కు కం వచ్చింద. అన్ని చెక్కులనిండా అతని కాలు. కవరుమిద అడ్రసు ఉండ లు. యింది. ఆ మరికాలో ఏం చేస్తు న్నాడు?

మం రెండు వారాలకి ఫోను. "వెంకీ! హౌ యూ?" అన్నాడు. ఆ గొంతు విని ఏడు చ్చింద. అతన్నిచూశాక ఎందుకో చెప్పరాని లు. గెడ్డెం పెంచాడు. అప్పుడు ఆమెకి మయింద. ఆ గడ్డంలో ఎన్ని తెల్ల వెంట్రుకలు! అంత చిన్న వయసులో.

"నీ చదువు ఎలా సాగుతోంది?" నవ్వుతూ ుంచుట్టూ చెయ్యేసి పలకరించాడు.

"'నా' చదువా! నీదా?"

"చదవేద నువ్వే. కానీ అది నా కోసం. వు నీ బాధ్యత వెంకీ! ప్రతిరోజూ నువ్వు పడిపోతున్నావు నాకు"

"చెప్పు. ఎలా తీర్చుకోవాలో చెప్పు. ఏం చెయ లో చెప్పు." ఏడుస్తూనే అడిగింది.

బ ంగా తన చుట్టూ చెయ్యివేసుకొని దగ్గరికి తీ కున్నాడు. "అంత సులువుగా చెప్తావా? కోరిక అడిగేముందు యిచ్చే అజ్ఞాత దేవతకి ఉండ గా?"

" లో ఆ అజ్ఞాత ఏనాటికయినా వస్తుం దని నీ లా తెలుసు?"

" మీద నాకు నమ్మకం వుంది వెంకీ- నీ మీద ు ఉంచిన విశ్వాసం మీద నమ్మకం వుంది"

" సారి నాకు చెప్పకుండా వెళ్లిపోకూ?" అంది.

న వ్వాడు, "సాధ్యంకానిమాటలు యివ్వను వెంకీ. టేకిట్ ఈజీ, నేనుండడంవల్ల నీ చదువు చెడిపో ంది."

"క సం ఎక్కడుంటావో చెప్పు."

" ెక్కడుంటావో నీకు తెలిస్తే, నువ్వా అక్క వుంటావు నేను చెప్పే వరకు—నేను ఉండవ న్న చోటే ఉండు."

ఆ త్రి బాగా తాగాడు. ఎప్పుడు నిద్ర పట్టింద తనకి నిద్ర పట్టింది. ఓరాత్రి మెలకువ వచ్చేసర మూసిన తన కళ్ళని చూస్తూ తన పక్క నే పడుకొని—

"ఏ చేస్తున్నావు?"

"నీ ఊపిరి తాగుతున్నాను."

అత శరీరం తియ్యని వాసనని తట్టుకోలేక పోయిం . అతన్ని రెండు చేతులతో మీదకి లాక్కు "రా—ఐ వాంట్ యూ" అంది ఆవేశం . ఎంత అందంగా ముద్దు పెట్టుకున్నాడు

"వద వెంకీ! ఐ యామ్ సారీ—మళ్ళీ ఈ పొరపా ు చెయ్యను."

"నో ఏల్లేదు. నువ్వు నాకు దక్కనిదే ఈ రాత్రి తె ల్లారదు." పసిపిల్ల లాగ మారాం చేసింది, డ్చింది, కేకలు వేసింది. చాచి లెంప కాయ కొట్టాడు.

మర్నాడు తెల్లారేసరికి మాయమయ్యాడు.

○ ○ ○

మెడిసిన్లో ఫస్టుక్లాసొచ్చింది మద్రాసు ప్లేన్లో తీసుకెళ్ళి తనే స్వయంగా కారులో వచ్చి పాండిచ్చేరిలో—జిప్మర్ లో—చేర్చాడు చదువు మీద ఉత్సాహం ఎందుకనో తగ్గింది.

"నాకు చదవాలని లేదు. నువ్వు ఎక్కడుంటావో చెప్తే జీవితాంతం నిన్ను చూస్తూ గడిపితే చాలునని వుంది."

నవ్వాడు. భుజం చుట్టూ ఆప్యాయంగా చేతులు వేశాడు. ఎంత ధైర్యంగా వుంది? ఓ ఆశదాని జీవితానికి అభయం చెప్తున్నట్టు" వర్షంలో తడిసిపోతున్న వాడికి గొడుగు పట్టి నట్టూ—

"నారుణం తీర్చుకోవాలని వుందా వెంకీ!"

"కాదు నీతో కలిసి బతికే క్షణాల్ని దూరం చేసుకుంటున్నానని బాధగా వుంద."

"నేను త్వరగా చచ్చిపోతానని భయమా?"

"ఎంత కాలం నీ తాగుడిని శరీరం భరిస్తుంది? తాగకు నాకోసం"

"ఒరోజు నువ్వు చెప్పకుండా మానేస్తాను వెంకీ. తొందర పెట్టకు."

మరో అరగంటకి అడిగాడు, ఆరోజు నిన్ను కొట్టినందుకు నామీద కోపం లేదా వెంకీ."

నవ్వింది. "మళ్ళీ మళ్ళీ నువ్వు కొట్టినా అలా మారాం చెయ్యాలని వుంది—నాకోరిక ఫలించేదాకా?"

నడుస్తున్న కారులోనే "దగ్గరకురా" అని కావలించుకున్నాడు. "నాగుండె మీద తల ఆనించు."

"నిన్ను కొట్టిన బాధ మరిపించే దాకా, నీ కోసం బతికుంటాను వెంకీ. నీ స్పెషల్ కోర్స్ న్యూరో సర్జరీ" అన్నాడు.

హఠాత్తుగా మాట మార్చినట్టు—స్పెషల్ ప్రసక్తి ఎందుకని?!

○ ○ ○

పాండిచ్చేరిలో ఎందుకనో దిగులు మరీ ఎక్కువయింది. అంత అందమయిన పరిసరాలు పాపిటదిద్దినట్టున్నబీచీ, అల్లరి సముద్రం, సాయంకాలాల్లో అరబిందో సమాధీ-జినియా పువ్వుల తోటలూ ఏవీ, మనశ్శాంతిని యివ్వలేక పోయాయి. ఎక్కడెక్కడో తిరుగుతాడు రాజా. ఏవో విచిత్రమయిన స్థలాలనుంచి ఫోన్ చేస్తాడు. ఒసారి వేలాంకన్నీ, మరోసారి అహమ్మదాబాదు, అంతలో రాజమండ్రి-యిలాగ.

"ఏం చేస్తున్నావు అక్కడ?"

"గడవణోయే మన జీవితానికీ పునాదులు వేస్తున్నాను.

"నేనిక్కడ ఉండలేక పోతున్నాను"

"నాకూ అలాగే వుంది వెంకీ. త్వరగా డిగ్రీ పుచ్చుకో"

గోల్డ్ మెడల్ పుచ్చుకుంది. డిగ్రీ పుచ్చుకునే సమయంలో దగ్గరే వున్నాడు రాజా, ఎందుకో ఆక్షణం గర్వపడి పోయింది.

"నువ్వనుకున్నట్టు తయారయానా?" అంది గౌను తొడుక్కొని ఎదురుగ్గానిలబడి.

"ఇంకా స్తెతస్కోపు పట్టు. యూ ఆర్ మై గోల్" అన్నాడు, ఆరోజు దాచుకోకుండా పసిపిల్లాడిలా కన్నీరు కార్చాడు. "ఎందుకేడుస్తావు?"

"వెంకీ! నా కలకి యింత బలం వుందా అని

పిస్తోంది నిన్ను చూస్తుంటే నా ఆలోచనలో యింత ఆత్మ విశ్వాసం వుందా?- వెంకీ! ఒక్క సంవత్సరం నన్ను చూడకుండా గడపాలి.!" అని ప్లేన్ టిక్కెట్టు తీశాడు.

"ఏమిటిది?" ఆశ్చర్యపోతూ అడిగింది.

"ఏడింబరోకి ఎగిరి పోతున్నాను."

"వో!" అని గావు కేక పెట్టింది

జ్వరంతో వణికి పోతున్న పసివాడు తల్లిని కావలించుకొన్నట్టు కావలించుకున్నాను. "వెంకీ! వెంకీ! కాదనకు. ఒక్క సంవత్సరం— పన్నెండు నెలలు—365—తర్వాత వచ్చిపోయే వరకు నీతోనే వుంటాను.

ఎందుకింత పట్టుదల! నేను వెళ్ళ అతనికేం లాభం? నన్ను ప్రతిక్షణం దూరంగా వుంచాలని ప్రయత్నిస్తాడేం?

ప్లేన్ ఎక్కేరోజు కేవలం పసివాడయి పోయాడు. అల్లరి చేశాడు. అందరి ముందు ఎయిర్ పోర్టులో ముద్దులు పెట్టుకున్నాడు.

"చూశావా ఈ డెయిరీ—యివాల్టి నుంచీ 'కౌంట్ డౌన్' ప్రారంభమవుతుంది వెంకీ— ఇవాళ చీకటి వడ్డాక 364 రోజులు."

తర్వాత ఎన్ని కేబుల్లో! ఎన్ని టెలిగ్రాములో 340- 290- 104- పది- అయిదు- మూడు-గుండె వేగం ఎక్కువయింది ప్లేన్ ఇండియాలో దిగుతూ వుంటే ప్లేన్ చక్రాలకంటె ముందుగా వాలి పోయింది గుండె-అతని కోసం వెంకట్ కళ్ళతో వెతికింది ఎయిర్ పోర్టంతా. నిన్న రాత్రే ఆఖరి టెలిగ్రాం వచ్చింది. ఇంత ఆతృతపడ్డవాడు కనిపించడేం? ఎక్కడ? ఎక్కడ?

ఏడుపొచ్చింది. టాక్సీ తీసుకుబయలుదేరింది. కాని ఎక్కడికి వెళ్ళాలి ఎక్కడుంటాడు రాజా? ఎక్కువ శ్రమపడవలసిన అవసరం లేకపోయింది. ఎయిర్ పోర్ట్ కి అరమైలుదూరంలో లారీ ఆక్సిడెంటు— లారీ క్రింద మెదడు పగిలిన రాజా- దూరంగా మోటర్ సైకిలు-

o o

ఎప్పుడు ఫెయింట్ అయిందో వెంకటలక్ష్మికీ తెలీదు. పోస్టుమార్టం గదిలోంచి రెసిడెంటు డెడ్బాడీ పక్కగా పెట్టారు.

"మైగాడ్! మైగాడ్!" అంటూ గదిలోకి శామ్యూల్ ....అతని చేతిలో లేబరేటరీ రిపోర్టు

"వెంకీ! నమ్ముతావా యీ విషయం?"

"ఏమిటి" అంది తెల్లబోయిచూస్తూ.

"రాజా సంసార సుఖానికిపనికిరాడు. వెన్నుపూసకి పెద్ద యింజురీ!"

"వాట్! నిన్న జరిగిన ఏక్సిడెంటులోనా?"

"కాదు. రైలు ఏక్సిడెంటు రోజుల్లోనేనట. అతని జేబులో ఎనిమిదేళ్ళ పాత రిపోర్టులున్నాయి."

విశ్వేషురాలయిపోయుంది. తనకు చెప్పకుండా దాచిన, తన ద్వారా సాధించవలసిన ప్రయోజనానికి కేవలం అరమైలు దూరం. ఎనిమిదేళ్ళ కల దారుణంగా లారీ చక్రాల కిందపడి-

మళ్ళీ ఫెయింటయింది ఆమె. ✱

# దీపావళి శుభాకాంక్షలతో

# డీలక్స్ వారి నూతన నవలా మాల

ఆంధ్రుల ప్రియతమ రచయిత్రి

**మాదిరెడ్డి సులోచన నవలలు**

| | | | |
|---|---|---|---|
| ఎంత ఘాటు ప్రేమయో (డైరెక్టు నవల) | — 12-50 | | |
| రవిచంద్ర | — 10-00 | శ్రీమంతులు | — 10-00 |
| సుషుప్తి | — 10-00 | బిందుపథం | — 10-00 |
| ఎదగని మనసులు | — 10-00 | | |

## మరియు

ఈతరం రచయిత

**మల్లాది వెంకటకృష్ణమూర్తి**

రచనలు

| | |
|---|---|
| ప్రవంతి (డైరెక్టు నవల) | — 12-00 |
| బ్రతుకు భయం | — 8-00 |
| బలికోరిన వజ్రాలు | — 10-00 |
| మిసెస్ పరాంకుశం (ఆంధ్రప్రభ సీరియల్) | — 8-00 |

మీ అభిమాన రచయిత్రి

**ఆర్. సంధ్యాదేవి**

రచనలు

| | |
|---|---|
| ప్రేమ మకుటం (డైరెక్టు నవల) | — 15-00 |
| హరిచందనం (డైరెక్టునవల) | — 15-00 |
| మువ్వల మురళి (ఆంధ్రపత్రిక సీరియల్) | — 14-00 |

| | |
|---|---|
| రాబందులూ—రామచిలుకలూ—వాసిరెడ్డి సీతాదేవి | — 10-00 |
| రత్నపరాజయం—కావిలిపాటి విజయలక్ష్మి (డైరెక్టు నవల) | — 11-00 |
| అపరాజిత—నలుగురు రచయిత్రుల సంయుక్త రచన | — 11-00 |

నాటికీ, నేటికీ, ప్రసిద్ధ రచయిత—గోపీచంద్ రచనలు

| | |
|---|---|
| యమపాశం | — 12-50 |
| పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా | — 15-00 |
| అసమర్థుని జీవయాత్ర | — 10-00 |



డీలక్స్ పబ్లికేషన్స్